## అడల్ట్స్ ఓన్లీ!


# తలుపుతట్టే అవకాశం

**-ప్రసాద్**

రాజారాంకు పెళ్లి పందిట్లో దూరంగా కనబడిన వ్యక్తి పరిచయస్తురాలిలా కనబడి ఆలోచనలో పడ్డాడు-

'సుశీలమ్మగారా? ఆ.. ఆవిడే. చూసి ఇరవై ఏళ్లయ్యిందిగా, గుర్తుపట్టడం కష్టమయింది. మరీ అంత కష్టం కాదులే. ఆవిడలో పెద్ద మార్పు రాలేదు. ఆ అందం, ఆ సౌష్టవం అలాగే ఉంది. దగ్గరి కెళ్లి పలకరిస్తే? అమ్మో, గతంలో జరిగినది ఆవిడకు గుర్తుంటే? ఉంటుంది. ఇన్నేళ్లయినా తనకు గుర్తు లేదూ? అలాగే ఆమెకీనూ. ఆనాడు ఆమె అన్నది తను మర్చిపోగలిగేడా?'

రాజారాం ఎక్కువ సేపు నిలువలేకపోయాడు. సుశీలమ్మను చూసాక వెళ్లి పలకరించకుండా ఉండటం అసాధ్యమనిపించింది. ఉండబట్టలేక దగ్గరికెళ్లి ''ఏమండీ, గుర్తున్నానా?'' అన్నాడు.




అప్పుడావిడ వయసు 35. తనకు 20. దూరపు బంధువులు కాబట్టి తరచు, వాళ్లింటికి వెళ్లి వస్తూండేవాడు. చదువు అయిపోయి, బందర్లోనే ఉండి ఉద్యోగాల కోసం అప్లై చేసే రోజులు. బోల్డంత తీరిక. ఆయన ఉన్నా, లేకపోయినా వాళ్లింటికి వెళ్లే చొరవ ఉండేది. సుశీలమ్మ హాయిగా కబుర్లు చెప్పేది. తననందరూ రామం అని పిలిచినా ఆవిడ మాత్రం రాజా అనేది. కొంటెగా మాట్లాడేది. తనకు గిలిగింతలు పెట్టేట్టు. ఆవిడను చూడడానికైనా వారానికోసారి తప్పకుండా వెళ్లేవాడు.

ఆవేళ మధ్యాహ్నం జరిగినది, ఏ ఒక్కటీ బీరుపోకుండా, తనకు గుర్తుంది. శనివారం సుమారు మూడుగంటలయి ఉంటుంది. తను వెళ్లాడు. ఆవిడ ఒక్కత్తీ, ఉంది. ఆయనా, పిల్లలూ ఊరెళ్లారట.

''పిల్లలకు సెలివిచ్చారుగా. ఈయన వాళ్లను తీసుకుని మా మరిదిగారి ఊరికెళ్లారు. అక్కడ రెండు రోజులుండి వాళ్ల పిల్లల్ని కూడా వెంటపెట్టుకుని వస్తారు. వాళ్లకీ సెలవలేగా'' అందావిడ.

ఓ పావుగంట సేపు అవీ, ఇవీ మాట్లాడేక ''మా మరిదిగారి పిల్లలు కూడా వస్తున్నారన్నానుగా. సెలవులుగా, పదిరోజులుంటారు. పెద్దగిన్నెలూ, కంచాలూ అటకమీద నుంచి దింపించి తోమిద్దామనుకున్నాను. సమయానికి వచ్చావు. కాస్త సాయం చేస్తావా?




ఆవిడ ఒక్క క్షణం తేరిపార చూసింది. ''నువ్వా? రాజా? చటుక్కున గుర్తుపట్టలేకపోయాను సుమా! చాలా మారిపోయావు. ఆ బట్టతలేమిటి? ఆ సోడాబుడ్డి కళ్లద్దాలేమిటి? ఎంత నాజూగ్గా ఉండేవాడివి, ఎలాఅయిపోయావ్!'' అంటూ చాలా ఆప్యాయంగా మాట్లాడింది. తన గురించి, భార్య గురించి, పిల్లల గురించి వివరాలడిగి తెలుసుకుంది. వాళ్ల పిల్లలు సెటిలయ్యారుట. వాళ్లాయన వేరే పెళ్లి కెళ్లవలసివస్తే ఈవిడ ఈ ఫంక్షన్‌కి ఒంటరిగా రావలసి వచ్చిందట. ఆవిడ మాట్లాడుతుండగానే ఎవరో వచ్చి పలకరించారు.

''మీరు వెళ్లండి. పెళ్లి హడావుడిలో ఉన్నట్టున్నారు. భోజనాల దగ్గర కలుద్దాం'' అంటూ రాజారాం వచ్చి దూరంగా కూచున్నాడు. ఎవరెవరో వచ్చి కబుర్లు చెబుదామని చూస్తున్నారు. కానీ అతని చూపులు సుశీలమ్మ చుట్టూనే తిరుగుతున్నాయి. ఎంత చక్కటి శరీరం. ఏం వంపులు. అప్పుడు, ఇరవై ఏళ్ల క్రితం ఎంత మత్తెక్కించాయో, ఇప్పుడూ అంతే మత్తెక్కిస్తున్నాయి. ఆ వంపులు చూసే కదూ, తను తొందరపడింది.

అటక మీద నుంచి దింపేద్దాం'' అంది.

అటకకు నిచ్చెన వేసి, తనను పైకెక్కించింది. పైన రేకు పెట్టెల్లో ఏవేవో సామన్లు. ''అది కాదు, అంతకంటే పెద్దది. మధ్యలో సొట్ట ఉంటుంది.'' అంటూ కింద నుంచి డైరెక్షన్లు ఇచ్చాక, ''ఏదీ చూపించు'' అంటూ నిచ్చెన సగం దాకా ఎక్కడం, చూపించాక కిందగు దిగి గిన్నెలు పెట్టడం, ఒంగి అవన్నీ సర్దడం, మళ్లీ ఎక్కడం. ఇవన్నీ సాగుతునున్నంత సేపూ తను అటక మీద నుంచి ఆమెను తనివితీరా చూసాడు.




అనువైన ఏంగిల్లో ఉండడం వల్ల ఆమె అందాలన్నీ వెన్నెల్లో ఆరబోసినంత హాయిగా కనువిందు చేసాయి. కుచ్చిళ్ళు ఎత్తి పెట్టడం వల్ల పిక్కలు, వంగినప్పుడు జఘనం కొట్ట వచ్చినట్లు కనబడి తనకు పిచ్చి ఎత్తించేయి. జాకెట్టు పాత దిలా గుంది. పెట్టిన పిన్నీసు వంగిపోయింది...బరువు ఓప లేక కాబోలు. ఆ చీలిక, కొండల మధ్య కనుమలా, స్వర్గానికి వేసిన తెల్లని రోడ్డులా..ఛ, తనకి కవిత్వం రాదు. తన మనస్సు లాగే ఆమె పమిట కూడా స్థిరంగా ఉండలేకపోతోంది. అస్తమానూ జారిపడిపోవడమే. నిచ్చెనెక్కి, గిన్నెలు అందుకునేటప్పుడు పైట చేతుల కడ్డం పడడంతో విసుక్కునేది. తనూ 'అరేరే' అని పై కన్నాడు కానీ చాలా సంతోషించాడు. అలా రెండు సార్లయ్యేక '' ఛ, వెధవ పైట, అడ్డొస్తోంది'' అంటూ దాన్ని నడుం చుట్టూ బిగించి చీరలోకి దోపింది.

**దోపడంలో చీర కిందకు దిగజారి చదునైన ఆమె పొట్ట, ఆ సైకతంలో సుడిగుండంలా ఆమె నాభి తనను పలకరించాయి. ఈమె పిల్లల తల్లి అంటే ఎవరైనా నమ్మగలరా? నిలవరించుకోవడం అసాధ్యమయిపోయింది. అయినా ఎలాగో ఉగ్గబెట్టుకున్నాడు.**

దోపడంలో చీర కిందకు దిగజారి చదునైన ఆమె పొట్ట, ఆ సైకతంలో సుడిగుండంలా ఆమె నాభి తనను పలకరించాయి. ఈమె పిల్లల తల్లి అంటే ఎవరైనా నమ్మగలరా? నిలవరించుకోవడం అసాధ్యమయిపోయింది. అయినా ఎలాగో ఉగ్గబెట్టుకున్నాడు. కానీ ఆమె ఆ స్థితిలో సగంపైన నిచ్చెన మెట్లు ఎక్కి, 'ఆ దబరా గిన్నెలు కూడా ఇచ్చేయి' అంటూ చేతులు చాపినప్పుడు తన చూపులు ఆమె వక్షోజాల మధ్యనే ఇరుక్కుపోయాయి. వాటిని కన్నార్పకుండా చూస్తూనే యాంత్రికంగా గిన్నెలు ఆమె చేతి కందించాడు. అంతలోనే తట్టింది- చేతుల్లో గిన్నెలు ఉండగా ఆమె తన వక్షాన్ని కాపాడుకోలేదని. ఇక ఉండబట్టలేక తన చేతులకు స్వేచ్ఛ ఇచ్చేసాడు.

ఆమె అదోలా చూసింది, ''ఆయన లేరని ధైర్యం చేస్తున్నావు కదూ. రాత్రికి రా. నీ పని చెప్తాను'' అంది. దాంతో తనకి ఒక్కసారిగా భయం వేసింది. వెన్నులోంచి చలి పుట్టుకొచ్చింది. తను చేసినదేమిటో తెలిసివచ్చింది. ఒక్కసారిగా, పరిగెడుతున్నట్టు, ఆమెను తోసుకుంటూ, నిచ్చెన దిగిపోయి బయటకు పారిపోయాడు. ఇల్లు చేరినా కాళ్ల వణుకు తగ్గలేదు. అందరికీ చెప్పేస్తుందేమో! నాన్నగారి దెబ్బలు తలుచుకుంటే భయం వేసింది. బంధువుల్లో తనకున్న మంచిపేరు పోతుందేమో, 'ఇలాటి వాడా? రామం' అని అందరూ ముఖాన్న ఉమ్మేస్తారేమో. బాబోయ్, అప్ట్నుంచీ సుశీలమ్మగారింటికి వెళ్లనే లేదు. అదృష్టం బాగుండి అది జరిగిన వారం రోజులకే తనకు ఉద్యోగం వచ్చి బందరు వదిలి వెళ్లిపోవలసి వచ్చింది. ఉద్యోగంలో చేరిన ఏడాదికిగానీ మళ్లీ బందరు వెళ్లలేదు. అప్పటికి సుశీలమ్మ మొగుడికి బదిలీ అయిపోయింది.

''ఏమోయ్ రాజా, అంత దీర్ఘాలోచనల్లో పడ్డావు'' అంటూ సుశీలమ్మ పలకరించడంతో వర్తమానంలోకి వచ్చాడు రాజారాం. తొట్రుపడి ''అబ్బే, ఏమీ లేదు'' అంటూనే ''రండి, కూచోండి. డిన్నర్‌కి ఇంకా టైమున్నట్టుంది'' అన్నాడు గబగబా.

''కూచోడానికి కాదు, విడిదిలో కాస్త పని వుంది. దూరంగా ఇచ్చారు. చిమ్మచీకటి. కాస్త తోడొస్తావేమోనని..'' అందామె. ''తప్పకుండా..పదండి'' అంటూ వెంట నడిచేడు రాజారాం.

ఆమె వెంట నడుస్తూంటే భలే తమాషాగా అనిపించింద తనికి. చుట్టూ చీకటి. పెళ్లి వారి గోల సుదూరంగా, నేపథ్య సంగీతంలా. ఆమె పట్టుచీర రెపరెప, ఒంటి మీది సెంటు, చుట్టూ మొక్కల నుంచి వచ్చే పరిమళానికి తోడుగా, ఆమె అడుగుతోంది. ''చిన్నప్పుడు ముద్దొచ్చేవాడివి. నాజూగ్గా ఉండేవాడివి. ఇరవై ఏళ్లొచ్చినా, ఇప్పుడేమిటి? నలభై ఏళ్లకే బొజ్జ..బట్టతల..మీ ఆవిడేమీ అనదా ఏమిటి?'' అంటూ గలగల నవ్వింది.

ఆవిడ చనువు చూసి రాజారాంకు ధైర్యం వచ్చింది. ఎన్నో ఏళ్లగా చెప్పలేని క్షమాపణ

## A జోక్స్

### ఎవరు?

ఇంగ్లీష్ సినిమా సెకండ్ షో చూసి ఇంటికొచ్చిన మన్మథరావు హుషారుగా భార్యని నిద్రలేపబోయాడు.

''అబ్బా...మళ్లీనా?'' మత్తుగా అంది భార్య కళ్లు తెరవకుండానే.

''మళ్లీ ఏంటీ? నేనిప్పుడేగా సినిమా చూసి వస్తుంటా?'' విస్తుపోయాడు మన్మథరావు.

''మరిందాక వచ్చెళ్లింది ఎవరబ్బా'' మగతగా అంది భార్య.

**-పి.వి.సుజాతారాయుడు** (జెజె నగర్)

### అవుట్

''రాత్రి ఏం జరిగిందే?'' శోభనం గదిలోంచి బయటికి వచ్చిన శోభనని అడిగింది సత్య.

''రెండు బంతులకే అవుటైపోయారే'' బావురుమంది ఆ క్రికెట్ పిచ్చివున్న శోభన.

**-తపస్వి** (తుని)

### బట్టలు

రాజారావు షర్టులకి, పాంట్లకి బటన్స్ కుడుతూ చెప్పింది అతని భార్య రాజేశ్వరి- ''ఇప్పటికైనా మా విలువ తెలుసుకోండి, ప్రపంచంలో మా ఆడాళ్లు లేకపోతే మీ మగాళ్లకి బటన్స్ ఎవరు కుడతారు''

''పిచ్చిదానా! మీ ఆడాళ్లు ప్రపంచంలోనే లేకపోతే అపుడు మాకు అసలు బట్టలే అవసరం వుండదుగా...'' అందుకని...

### సహాయం

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తోంది లత- ''పార్కులో కూర్చున్న నన్ను చీకటి పడుతుండగా ఎవడోవచ్చి పచ్చగడ్డిమీదకి తోసి నా వంటి మీద బట్టలన్నీ విప్పేసి జాకెట్లో చెయ్యిపెట్టి డబ్బంతా తీసుకుని పారిపోయాడు''

''అలాగా...మరి అలాంటి సమయంలో మీరు సహాయం కోసం ఎందుకు అరవలేదు?''

''మరి...అతను దొంగతనానికి వచ్చాడనుకోలేదు.'' నిరాశగా చెప్పింది లత.

**-గుత్తుల శ్రీనివాసరావు**(దొంతికుర్రు)

# ప్రేమలేఖ రాస్తున్నారా?

'ప్రేమలేఖ' రాయడం కూడా ఒక గొప్ప కళే!

మొట్టమొదట ప్రేమలేఖను రాసేటప్పుడు చాలామంది ఎన్నో పేపర్స్‌ను వేస్ట్ చేసి తలపట్టుక్కూర్చుంటారు. ఏం రాయాలో, ఎలా రాయాలో తెలియక తికమకపడి అసలు ఏమి వ్రాయాలనుకున్నారో అది మరిచిపోయి మరోది రాసి చిక్కులు కొనితెచ్చుకుని నానా అవస్థలు పడుతూ వుంటారు. అట్లా అవస్థలు పడకుండా చక్కగా వ్రాయటానికి కొన్ని చిట్కాలు...

★ ముందు మీ మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడే వ్రాయండి.

★ పగలుకన్నా, రాత్రి వ్రాయటానికి ప్రయత్నించండి. మంచి ఆలోచనలు వస్తాయి.

★ మీ మనసులా స్వచ్ఛంగా వుండే 'తెల్లకాగితాన్ని' ఎంచుకోండి.

★ అటుప్రక్క, ఇటుప్రక్క కొంత ఖాళీ, పైన క్రిందా కొంత ఖాళీ వదిలి మేటర్ పేపర్‌కి మధ్యగా వచ్చేటట్లుగా వ్రాయండి.



★ రకరకాల కలర్స్‌తో వ్రాయకుండా అందంగా, ఆకర్షణీయంగా ఉండాలంటే బ్లూ పెన్‌ని ఎంచుకోండి.

★ మీ రైటింగ్ విషయంలో జాగ్రత్త తీసుకొని తప్పులు లేకుండా సాధ్యమైనంత అందంగా, గుండ్రంగా, వ్రాయండి.

★ ఏమని సంబోధించాలా అని బుర్రబద్దలు కొట్టుకోనక్కరలేదు. వారి పేరు వ్రాయండి. పేరు తెలియని పక్షంలో మగవారికి అయితే 'హలో' అని ఆడవారికి అయితే 'కుమారి' అని మొదలుపెట్టండి.

★ సాధ్యమైనంత వరకు కొట్టివేతలు లేకుండా చూడండి.

★ మొదటి పేరు నాలుగు అక్షరాల గాప్ వదిలి క్రిందలైనులో మేటర్ మొదలు పెట్టండి.

★ అనవసర విషయాల జోలికిపోకుండా ముఖ్యమైన విషయాలే రాయండి.

★ ఎదుటివారు బాధపడే విషయాలు వారిని గురించి మీరు తెలుసుకున్న విషయాలు వ్రాయొద్దు.

★ అబద్ధాలు ప్రేమికులకు అసలే వద్దు సుమా.

★ మధ్య మధ్యలో వారిని, అందాన్ని పొగుడ్తూ వ్రాయటానికి ప్రయత్నించండి.

★ మీరు అవతలి వ్యక్తిని ప్రేమిస్తున్న, గౌరవిస్తున్న భావం ఉత్తరంలో కనిపించాలి.

★ చివర లెటర్ ముగించిన తరువాత రెండు లైన్‌లు వదిలి, పేపర్‌కి కుడిప్రక్కన 'విత్ లవ్' (ప్రేమతో) అని వ్రాసి రెండులైన్స్ క్రిందన సంతకం అందంగా, హుందాగా ఉండేలా పెట్టండి.

'సృష్టిలో అతి విలువైనది, అతి గొప్పది రెండు అక్షరాల ప్రేమ' అలాంటి ప్రేమను జయించటానికి ఇలాంటి కొన్ని నిబంధనలు పాటించక తప్పదు. బెస్ట్ ఆఫ్ లక్.

**–దాసరి మదన్.**

---

ఇప్పుడు చెప్పేస్తే మంచిది, మన్నిస్తుంది అనుకున్నాడు. ''ఆవేళ మధ్యాహ్నం..నేను చేసినదానికి సిగ్గుపడుతున్నాను. మీరేమనుకున్నారో ఏమో గానీ, తర్వాత చాలా ఇదయ్యేను'' అన్నాడు నట్టుతూ.

ఆవిడ నవ్వింది. మనోహరంగా. ''అదా?'' అంది. ''ఆవేళ రాత్రి రాలేదేం? మళ్లీ కనబడకుండా పోయేవు కూడా, ఊరొదిలి వెళ్లేటప్పుడేనా నేను గుర్తుకురాలేదు'' అంది ఫిర్యాదు చేస్తున్నట్లు.

రాజారం బుర్ర తిరిగింది. ''రాత్రికి రావడం ఏమిటి? వస్తే అందరికీ చెప్తానన్నారుగా..'' అన్నాడు.

ఆవిడ తెల్లబోయింది. ''నీ మొహం. నేను అందరికీ చెప్తాననడం ఏమిటి? నేనన్నదేమిటి?– నీ పని చెప్తానన్నాను. ఆయన ఊళ్లో లేరని గుర్తు చేస్తున్నా కూడా కదా..'' అంటూ ఆమె అంటూండగానే రాజారాంకు హఠాత్తుగా స్ఫురించింది. 'పని చెప్తాననడంలో' అర్థం. ''ఆడది అంతకంటే విపులంగా ఏం చెప్తుందయ్యా, నీ కంగార్లో నువ్వు గ్రహించలేకపోయావు కానీ'' అంటోంది ఆవిడ.

రాజారాం కాస్సేపు ఆగి, అర్థం చేసుకున్నట్టు తల పంకించాడు. 'నా కర్థం కాలేదప్పుడు' అనుకున్నాడు..

ఇప్పుడు రాజారాంకు అర్థమయింది

రాజారాంలో ఒక్కసారిగా ఉద్రేకం పొంగివచ్చింది. ఆనాడు తను పోగొట్టుకున్నది ఇన్నాళ్లకు మళ్లీ అందించాడు భగవంతుడు. నడక ఆపి నిలిచిపోయాడు. ఆమె భుజాలు పట్టుకుని తన వైపునకు తిప్పుకుంటూనే నడుం చుట్టేసి, దగ్గరకు లాక్కోబోయాడు. కానీ సుశీలమ్మలో ఆ తొందరపాటు కనబడలేదు. నిదానంగానే చెప్పింది.

''అప్పుడు చెయ్యలేని పని ఇప్పుడు చెయ్యాలని చూడకు. ఆ పొంగు అలాటిది. అది అలా విఫలమయ్యేక రెండేళ్లపాటు నీకోసం కలవరించేను, నిజమే. కానీ తర్వాత ఆ ధ్యాసపోయింది. నువ్వు నా గురించి పట్టించుకోలేదన్న కోపం నా కోరికను క్రమంగా చంపేసింది. ఇప్పుడు తెలిసివచ్చింది. నువ్వు సరిగ్గా అర్థం చేసుకోలేకపోయావని. నీ తెలివితక్కువతనం ధర్మమాని నా పాతివ్రత్యం నిలబడింది. అన్నీ ఉడిగిపోయిన తర్వాత ఇప్పుడు దాన్ని పాడుచేసుకోవడం ఎందుకు? అందునా నువ్వు మునపట్లా లేవుగా..'' అని ఆమె అనగానే రాజారం చేతులు యాంత్రికంగానే పట్టు సడలించాయి.

ఆమె వడివడిగా అడుగులేసింది. రాజారాం కూడా ఆమె వెంట అదే వేగంతో నడవబోయేడు.

''విడిది దగ్గరపడింది. ఆ మూల గదిలో మగాళ్లెవరో పేకాడుతున్నట్టున్నారు. అదృష్టం తలుపు తట్టేది ఒక్కసారే. అప్పుడు తలుపు తీయకపోతే తిరిగి రాదది. నువ్విక్కడే కాస్సేపాగి, మరీ లోపలికి రా. ఎవరైనా చూస్తారేమో'' అంటూ రాజారాం జవాబు చెప్పేలోపునే ఆమె గబగబా లోపలికి వెళ్లింది.

ఆ రోజు లగాయితూ ఆ శనివారం మధ్యాహ్నం నాటి తన అవగాహనాలోపం గుర్తుకు వచ్చినప్పుడల్లా రాజారాంకి పిచ్చి ఎక్కినట్టుండేది. ★

---



## మళ్లీ సుమలత...

చాలా కాలం క్రితం కృష్ణ నటించిన 'సమాజానికి సవాల్' చిత్రంలో ఆయన చెల్లెలిగా నటించిన సుమలత ఆ తర్వాత అనేక చిత్రాల్లో హీరోయిన్‌గా నటించింది. తెలుగులోనే కాకుండా, దక్షిణాది భాషా చిత్రాలతోపాటు అటు హిందీలోనూ నాయికగా పాత్రల్ని పోషించిందామె. కన్నడ నటుడు అంబరీష్‌ని ప్రేమించి పెళ్లాడిన సుమలత పెళ్లి తర్వాత సినిమాలకి గుడ్‌బై చెప్పేసి ఇప్పటివరకూ గృహిణిగా తన 'డ్యూటీ'ని నిర్వహిస్తూ వచ్చిన సుమలత మళ్లీ ఇప్పుడు సినిమాల్లోకి వస్తోంది. వైజయంతీ మూవీస్ వారు కృష్ణ కుమారుడు మహేష్ బాబు హీరోగా నిర్మిస్తున్న చిత్రంలో సుమలత - మహేష్‌కి మేనత్తగా నటిస్తోంది. తొలి చిత్రంలో కృష్ణ చెల్లెలిగా నటించిన సుమలత ఇప్పుడు ఆయన కుమారుడికి మేనత్తగా నటిస్తూ పునఃప్రవేశం చేయడం మరి విశేషమేగా!

-జె.ఎం.